కందుకూరు మండల ప్రత్యేక అధికారిగా వెంకట్

కందుకూరు, జూలై 4 : కందుకూరు మండల ప్రత్యేక అధికారిగా వెంకట్ నియమితులయ్యారు.ఎంపీపీల పదవీ కాలం నేటితో పూర్తి కావడంతో రంగారెడ్డి జిల్లా కలెక్టరు శశాంక్ వెంకట్‌ను నియమించడంతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఎంపీడీఓ సరిత, ఎంపీహెచ్ఓ విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ పద్మ,జూనియర్ అసిస్టెంట్ మహలక్ష్మి, మండల పరిషత్ సిబ్బంది వెంకటేశ్, దశరథ పుష్పగుచ్ఛం అందజేశారు.

ఆయుష్ సందర్శన

ఆయుష్ సంస్థను సందర్శించిన అక్కమహాదేవి కళాశాల విద్యార్థులు

సైదాబాద్, జూలై 4 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని గడ్డి అన్నారంలోని ఆయుర్వేద పరంపర సంస్థను గురువారం కర్ణాటక బీదర్‌లోని అక్కమహాదేవి ఆయుర్వేద వైద్య కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సర ఆయుర్వేద విద్యార్థులు సందర్శించారు. కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ మంజుల, సుజాత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకృష్ణ పర్యవేక్షణలో విద్యార్థులు ఆయుర్వేద వైద్య ఉన్నతిని అవగాహన చేసుకొని ప్రేరణ పొంన నిమిత్తం ఆయూష్ పరిశీలించారు. ఆయూష్ సంస్థల పనితీరును, చేపట్టే కార్యక్రమాలను, గ్రంథాలయంలోని పురాతన, సంగ్రహాలయంలోని తాళ పత్ర గ్రంథాలు, వైద్య చికిత్స చరిత్ర సంబంధించిన విషయాలను ఆయూష్ సంస్థ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ జీ.పీ ప్రసాద్ విద్యార్థులకు వివరించారు. ఆయూష్ పరిశోధన అధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సంతోష్ మనే,డాక్టర్ సాకేత్‌రామ్, డాక్టర్ క్రిస్ అంటోని, లైబ్రేరియన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సుందరీకరణ పనులు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మంత్రాల చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జూలై 4: మంత్రాల చెరువు సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువు సుందరీకరణ పనులను ఆమె పరిశీలించారు. సుందరీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బతుకమ్మ ఘాట్‌కు రంగులు వేయించాలని తెలిపారు. చెరువు కట్టపై నంది విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. వాకర్స్ కోసం కూర్చోవడానికి చెంచీలు ఏర్పాటు చేయించాలన్నారు. చెరువు చుట్టూ పచ్చదనం ఉట్టి పడే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. వాకర్స్‌కు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వాకింగ్ ట్రాక్ వెంట మొక్కలను నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలన్నారు. చెరువులోకి మురుగు నీరు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షం నీరు మాత్రమే చెరువులోకి పోయే విధంగా చూడాలన్నారు. చెరువు సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. జాప్యం చేస్తే ఇబ్బందవుతుందన్నారు. మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి, డీఈఈ వెంకన్న, ఏఈ శ్రీనివాస్, కార్పొరేటర్లు ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, జూలై 4: చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీ, శ్రీనిధి కాలనీ, కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజీలో నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు రూ. 93 లక్షల నిధులు మంజూరయ్యాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా మాధవనగర్ కాలనీలో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాధవనగర్ కాలనీ, శ్రీనిధి కాలనీ, కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజీలో ఎప్పుడో నిర్మించిన రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని తెలిపారు. దీంతో ఆయా కాలనీల ప్రజలు తమ రోడ్ల సమస్యను పరిష్కరించాలని పలుమార్లు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ఆయా కాలనీవాసులు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యకు పరిష్కారం చూపేందుకు తాను ప్రత్యేక చొరవ తీసుకుని ఆయా రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.ఇందులో భాగంగానే మాధవనగర్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. మిగతా కాలనీల్లో సైతం త్వరలోనే పనులు ప్రారంభంకానున్నట్లు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రధాన సమస్యలకు దశల వారీగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, సీనియర్ నాయకులు గోగిరెడ్డి అంజిరెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, సదానందరెడ్డి, నియోజకవర్గం యూత్‌వింగ్ అధ్యక్షుడు రవిముదిరాజ్, కాలనీ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, బెనర్జీ, సత్తయ్య, గోగు శేఖర్‌రెడ్డి, చేగోని మల్లేశ్‌గౌడ్, బొంబాయి (యాదయ్య), రాజశేఖర్, మనోహర్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ముందుకు రావాలి

రేకుల షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఈవో శ్రీనివాస శర్మ, చైర్మన్ నల్ల రఘుమారెడ్డి

చంపాపేట, జూలై 4: ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి అన్నారు. స్వామివారి గర్భగుడి ముఖద్వారం ముందు, రథశాల ఏర్పాటు దుర్గమాత ఆలయం నుంచి, సంతోషిమాత ఆలయం వరకు దాతల సహకారంతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభానికి గురువారం ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస శర్మ, చైర్మన్ నల్ల రఘుమారెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, బబ్బూరి ఆనంద్ గౌడ్, గూడూరు మధుసూదన్‌రెడ్డి, చీర తిరుమలేశ్, బీసు కుంట్ల సత్తీశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

మాదన్నపేట, జూలై 4: మాదన్నపేటలోని శ్రీ మధుర సన్నమ్మ దేవాలయ 3వ వార్షికోత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఉదయం దేవాలయాన్ని వివిధ రకాల పూలతో అలంకరించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ధరమ్ కుమార్,ప్రకాశ్,బాబురావు ,గజ్జి వినోద్,తంగెళ్ల సుధీర్,తత్తరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

అంగన్ వాడీ కేంద్రాలే విద్యకు పునాది

ప్రాథమిక విద్యపై మూడు రోజుల శిక్షణలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు

బడంగ్‌పేట, జూలై4: సృజనాత్మకతతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందించడానికి అంగన్ వాడీ టీచర్లు కృషి చేయాలని హయత్ నగర్ ప్రాజెక్టు డైరెక్టర్ వినీతా దేవి అన్నారు. సరూర్‌నగర్‌లో ఉన్న హయత్ నగర్ ఐసీడీఎస్ ప్రాజెక్టులో అంగన్‌వాడీ టీచర్లకు(ఈసీసీఈ) ఎర్లీచైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యూకేషన్ పై మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల పాటు అంగన్ వాడీ టీచర్లతో వర్కుషాప్ నిర్వహించారు. ఆట పాటలతో అంగన్ వాడీ టీచర్లు అలరింప చేశారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ చిన్నారుల సంపూర్ణ అభివృద్ధి పెంపొందించుకోవడానికి పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్క టీచర్ పాఠ్య పుస్తకాలలో ఉన్న అంశాలను ప్రణాళిక ప్రకారం బోధించాలన్నారు. గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. మూడు సంవత్సరాల పిల్లల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలే పునాది అన్నారు. పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ స్థాయిలో ప్రేరణాత్మక కృత్యాధార బోధన ఉంటుందన్నారు. . కార్యక్రమంలో ట్రైనింగ్ మాస్టర్ వనిజా, సూపర్ వైజర్ గీత, పోషణ్ అభియాన్ జిల్లా కోర్డినేటర్ శ్రీనివాస్, బ్లాక్ కోర్డినేటర్ యాదగిరి, అంగన్ వాడీ టీచర్లు బిరుదు యశోద,అనంత లక్ష్మి, రేణుక, శోభ, కవిత, మంగ, కల్పన , రజిని, శోభ, మంజూల, ఉమా, భాగ్య, పుష్ప, మాణిక్యమ్మ , కౌసర్, గీత, రేహాన, రమణ, తదితరులు ఉన్నారు.

కేసు మూసివేతపై ఆందోళన

మాదన్నపేట, జూలై 4: నేరం జరిగినప్పటికి కేసును పూర్తి స్థాయి లో దర్యాప్తు చేపట్టకుండా మూసి వేయడంతో ఫిర్యాదు దారులు అయోమయానికి గురయ్యారు. వివరాల్లోకి వెళితే మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదన్నపేట శ్రీ దాయానంద్ కూరగాయల మార్కెట్‌లో కిరాయిదారులు ఒక వైపు భాగం కూల్చివేసి అక్రమంగా షెటర్లు నిర్మించారు. దీంతో అనుమతి లేకుండా చట్ట విరుద్ధంగా తమ ఆస్తిని ధ్వంసం చేశారని భూ యజమానులు ,సభ్యులు డి.ఆండాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో కిరాయిదారులకు ఆస్తి ధ్వంసం చేయడానికి,అక్రమ నిర్మాణాలకు లిఖిత పూర్వంగా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని భూ యజమానులు తెలిపారు. కేవలం నిందితుల ఇచ్చిన సమాచారాన్ని ఆధారాలు లేకుండా విశ్వసించి కేసు మూసి వేయడంతో బాధితులు ఆశ్చర్యానికి గురయ్యారు. దర్యాప్తు పూర్తి కాకుండానే కేసును మూసి వేయడం పై బాధితులు ఆందోళన చెందుతున్నారు.

మతం పేరుతో చిచ్చుపెట్టడం తగదు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ కార్పొరేటర్ అర్జున్

బడంగ్‌పేట,జూలై4: ప్రశాంతంగా ఉన్న కాలనీ ప్రజల మధ్యన మతం చిచ్చు పెట్టడం బీజేపీ నాయకులకు తగదని బీఆర్ఎస్ కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్ అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ సప్తగిరి కాలనీలో ఉన్న పార్కు స్థలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని తొలగించి కొత్తది నిర్మిస్తామని చెప్పినప్పటికి బీజేపీ నాయకులు కొంత మంది కాలనీ వాసులను రెచ్చగొట్టి ధర్నాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో సప్తగిరి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింగ్ తాత్కాలికంగా గణేశ్ మండపాన్ని ఏర్పాటు చేసుకుంటామని, అధికారులు ఎప్పుడు తొలగించ మంటే అప్పుడు తొలగిస్తామని లిఖిత పూర్వకంగా కమిషనర్‌కు రాసి ఇచ్చారన్నారు. వారి ఒప్పందం ప్రకారమే అధికారులు గణేశ్ మండపాన్ని తొలగించడం జరిగిందన్నారు. మహిళల కోసం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రూ.10 లక్షలతో మహిళా భవనం నిర్మించడానికి మాత్రమే గణేశ్ మండపాన్ని అధికారులు తొలగించారన్నారు. పార్కును కొంత మంది కబ్జా చేయడానికి చూస్తే రూ.14లక్షలతో ప్రహరీ నిర్మించినట్లు తెలిపారు.

బహిరంగా ప్రదేశాల్లో చెత్త వేయొద్దు

సరూర్‌నగర్ చెరువు ప్రాంతంలో పర్యటిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్

ఎల్బీనగర్, జూలై 4: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. గురువారం సిబ్బందితో కలిసి సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో, సరూర్‌నగర్ చెరువు ప్రాంతంలో పర్యటించి ఆయా ప్రాంతాల్లో పలు సమస్యలను గుర్తించారు. అనంతరం బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడాన్ని అరికట్టేందుకు చేపడుతున్న చర్యల్లో భాగంగా సైరన్ సీసీ కెమెరాను ప్రారంభించారు. ఇదే విధంగా కొత్తపేట, చైతన్యపురి డివిజన్లలో పర్యటించి ఆయా డివిజన్ల స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉప కమిషనర్ సు జాత, కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ పవన్‌కుమార్, ఏఈ శ్రీనివాస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీరాందాస్ పాల్గొన్నారు.

కాలనీల్లో అపరిశుభ్రత ఉండద్దు

సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

మలక్‌పేట, జూలై 4: బోనాల ఉత్సవాలు సమీపిస్తున్నందున కాలనీల్లో ఎక్కడ అపరిశుభ్రతకు తావులేకుండా పారిశుధ్యం నిర్వహించాలని, చెత్తా చెదారం, డెబ్రిస్‌ను పూర్తిగా తొలగించాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి సూచించారు. త్వరలో ప్రారంభం కానున్న బోనాల ఉత్సవాల నేపథ్యంలో గురువారం కృష్ణతులసీ నగర్ కమ్యూనిటీ హాల్లో పారిశుధ్య విభాగం అధికారులు, ఆలయాల కమిటీ సభ్యులతో ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పారిశుధ్య విభాగం డీఈ వెంకటపతి రాజు, ఎస్ఎస్ గోవిందరెడ్డి, జవాన్ రమేశ్, ఎస్ఎఫ్ఏలు సిబ్బంది గణేశ్, సుభాశ్, ముజీబ్, శ్రీను నాయక్, శ్రీను, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, అక్షయ్, బొక్క మధుసూదన్‌రెడ్డి, ఆలయాల కమిటీ సభ్యులు అమిత్‌కుమార్, దేవేందర్, రవి, యాదగిరి, లక్ష్మణ్, ఉమేశ్, మురళీ, సురేశ్ పాల్గొన్నారు.

16.1 కిలోల గంజాయి పట్టివేత

హయత్‌నగర్, జూలై 4: ఒరిశా నుంచి బస్సులో హైదరాబాద్‌కు అక్రమంగా రవాణా అవుతున్న 16.1 కిలోల గంజాయిని గురువారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌టీఎఫ్ సూపరింటెండెంట్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఒడిశా నుంచి బస్సులో రూ.3 లక్షలు విలువైన గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తున్న క్రమంలో అందిన సమాచారం మేరకు హయత్‌నగర్ పరిసర ప్రాంతంలో పోలీసులు పట్టుకున్నారు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్న జయదేవ్ నెలూర్ అనే వ్యక్తిని పట్టుకుని విచారించగా ధూలిపేట్‌లోని అశోక్ సింగ్‌కు ఇవ్వడానికి తీసుకొచ్చానని నిందితుడు వెల్లడించారు. అశోక్‌సింగ్‌ను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా తప్పించుకుని పరారయ్యాడు. గతంలో హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని గంజాయి విక్రయాలు జరిపే ఒడిశా రాష్ట్రానికి చెందిన మిలన్‌దేవ్‌నాథ్ అనే వ్యక్తి విక్రయాలు సాగిస్తుండేవాడు. అతడిపై పలు కేసులు నమోదు కావడంతో అతడి అనుచరుల ద్వారా గంజాయిని సప్లయి చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. నూతనంగా ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం సెక్షన్ 105 అండ్ 185 బీఎన్ఎస్ఎస్(కొత్త చట్టం) ప్రకారం వీడియో తీయించి పకడ్బందీగా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. గంజాయిని పట్టుకున్న వారిలో సీఐ ఎంపీఆర్ చంద్రశేఖర్, ఎస్ఐ సాయికిరణ్, సిబ్బంది యాదగిరి రాజు, యాదగిరి, మహేశ్, రజనీకాంత్, అశ్విన్, వాసు, ప్రభు, రాహుల్ ఉన్నారు. గంజాయిని పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్‌రెడ్డి, జాయింట్ కమిషనర్ ఖురేషి, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ అభినందించారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

7న కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలు

సమావేశంలో మాట్లాడుతున్న కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌రావ్

చంపాపేట, జూలై 4: లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు ఈ నెల 7న వైభవంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షుడు నడికుడ జయంత్‌రావు తెలిపారు. గురువారం చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ గాయత్రీనగర్ చౌరస్తాలోని ఆనంద్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ అధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయంత్‌రావు మాట్లాడుతూ కొన్నేళ్లుగా లోయర్ ట్యాంక్ బండ్‌లోని శ్రీశ్రీ కనకాలమ్మ అమ్మవారికి తమ కుమ్మరులే తొలి బోనాల జాతర నిర్వహిస్తున్నామని తెలిపారు. బోనాల ఉత్సవాల్లో స్వచ్ఛమైన మట్టి కుండలతో పుదించిన 105 బోనాలతో పోతరాలు, శివసత్తుల ఆట, పాటలు, మంగళ వాయిద్యాలతో బోనాల ఊరేగింపు నిర్వహించి కుమ్మరులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి పాత్రలనే వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. కనకాలమ్మ బోనాల జాతరలో రాష్ట్ర వ్యాప్తంగా ఉండే కుమ్మరులంతా పాల్గొనాలని ఈ సందర్భంగా జయంత్‌రావు పిలుపునిచ్చారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ ఎగిరిశెట్టి వీరయ్య, మహిళా కన్వీనర్ ఆర్ లక్ష్మి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామన్ కోడ్ వీరేశం, కోశాధికారి ఆమంచి రాజలింగం, కార్యదర్శి జిల్లెల శంకర్, మెద్చల్ జిల్లా అధ్యక్షుడు యంజాల చంద్రయ్య, కో కన్వీనర్ కాసుల రవీందర్ పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జయంతి

ఆర్కేపురం, జూలై 4 : స్వాతంత్ర్య సంగ్రామంలో విప్లవ జ్యోతిని రగిలించిన విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, చిత్రలేఅవుట్ కాలనీ అధ్యక్షులు పెండ్యాల నగేశ్ అన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా చిత్రలేఅవుట్ కాలనీలోని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి క్షత్రియ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ, స్వీట్స్ పంపిణీ చేశారు.

సీసీ రోడ్ల నిర్మాణాల పరిశీలన

జూలై 4 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఆస్మాన్‌ఘడ్ గాంధీనగర్, ఖాద్రియా మసీదు వద్ద కొనసాగుతున్న సీసీ రోడ్లు నిర్మాణాలు, ప్యాచ్ వర్క్ పనులను గురువారం డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతప్రమాణాలను పాటించాలని, పనులు సకాలంలోనే పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

అసత్యపు ప్రచారాలు నమ్మొద్దు

మాట్లాడుతున్న లక్ష్య స్కూల్ చైర్మన్ సోమవరపు కార్తీక్

వనస్థలిపురం, జూలై 4 : తమ పాఠశాలపై చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని లక్ష్య స్కూల్‌ఆఫ్ ఎక్స్‌లెన్స్ చైర్మన్ సోమవరపు కార్తీక్ కోరారు. గురువారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సామనగర్‌లోని పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది తమ పాఠశాలకు వచ్చి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. దానికి తాము నిరాకరించడంతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. తమకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, **Mr.Macha Ambadas S/o. Mr.Laxmi Narsaiah**,this notice is hereby given to the general public that my client is the owner of the property being building consisting of Ground Floor bearing H.No. 4-11-43/SNC/32EP on Plot bearing No.32(Eastern Part), with built up area 1406.52 Sq.Fts, admeasuring 240 Sq. Yards, in Survey No.207, Situated at information Colony, situated at Anmagal, Hayathnagar Village and Revenue Mandal, under Ward No.4, Block No.11 of GHMC, L.B. Nagar Circle-III, Ranga Reddy District, having acquired the same vide a Registered Sale Deed bearing document No.744 of 2013 dated 15-02-2013 from Mr.G. Raj Kumar rep by his General Power of Attorney holder Mr. M.Ramesh. Mr. G.Raj Kumar has purchased the property vide a Registered Sale Deed bearing document No. 1471 of 2010 dated 15-07-2010 from Mr.B. Arogya Reddy and later he has executed a Registered General Power of Attorney bearing document No. 4302 of 2012 dated 22-09-2012 in favour of Mr. M. Ramesh.

It is informed to the general public that my client, Mr. Macha Ambadas has lost/misplaced the original link document of the property i.e Registered Sale Deed bearing document No. 1471 of 2010 dated 15-07-2010 while travelling and the same is not available in original with my client.

It is further informed that, any person who has found or who finds the above mentioned Title deed, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 10 days from the date of publication of this notice with relevant documents in support of their claim.

Sd/- SRIRAM REGANI, Advocate
Flat No. 307, MNK'S Vittal's Central Court ,
New Bhoiguda, Secunderabad-500003.
Contact: 9849781090

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Sri M.Ravinder Reddy and others have filed a suit for Declaration, Recovery of Possession and for Perpetual Injucntion in O.S.No. 921 of 2023 on the file of IIIrd Additional District Judge, R.R. District Courts at L.B.Nagar, in respect of Open Plot, in Sy.No. 57/1, consisting of Room admeasuring 2000.00 Sq.yards, situated at Mallikarjuna Nagar, Kharmanghat Village, Saroornagar Revenue Mandal, R.R. District against G.Chenna Reddy and & others with regard to the above mentioned Land. The said G.Chenna Reddy and others have illegally grabbed and occupied my client's land and started construction. It is further submitted that my client has filed Two Interlocutory Applications in I.A.No. 724 of 2023 for Ad-Interim Injunction from alienating or transferring, likewise my client has filed another I.A.No. 725 of 2023 for not to change the nature of suti schedule property nor to construct. The above said defendants in the suit i.e., G.Chenna Reddy and 7 others who have no right and title over the same is proceeding with construction illegally without any right and title. The said IA's as mentioned above are pending for enquiry. My clients has also filed Criminal Complaint in FIR No. 168 of 2024 Under Secton 420, 471, 120-B, Read with 34 of IPC against the defendants in the suit who are arrayed as accused in the above crime and the same is pending for investigation, apart from the same there are many othr crimes registered against G.Chenna Reddy and others, in Remand case diary in Crime No. 168 of 2024.

2. The General Public are hereby informed not to enter into any kind of transaction with (1) G.Chenna Reddy, (2) G.Lalithamma, (3) E.Venkateswarlu, (4) E.Kavitha, (5) M/s. Mahalakshmi Constructions, Rep. by its Managing Partner, M.Tirumala Reddy. As the said property exclusively belongs to my client which was grabbed by G.Chenna Reddy and others. Inspite of this caution notice if any person ventures/purchase of the said property they will be doing so at their own risk, peril cost and consequences arising therefrom. The matter is subjudice and pending before the IIIrd Additional District Judge, R.R. District Courts at L.B.Nagar.

M/s. S.R. SANJEEV KUMAR, K.PAVAN KUMAR, BADRA NANAVATH, Advocates
Off: Flat No. 104, 1st Floor, Brundavan, Prashanth Nagar,
Beside Bharat Petrol Pump Lane,
Moosarambagh, Hyderabad-500 036,
Cell No. 9848086188.

పదవులు శాశ్వతం కాదు

ఎంపీటీసీలను సన్మానించిన నాయకులు

కందుకూరు, జూలై 4 : పదవులు శాశ్వతం కాదని ఆర్డీఓ సూరజ్ కుమార్ తెలిపారు. ఎంపీటీసీల పదవీకాలం పూర్తి కావడంతో గురువారం మండల పరిషత్ సమావేశపు హాలులో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డితో పాటు ఎంపీపీ మంద జ్యోతి పాండు, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సురుసాని రాజశేఖర్‌రెడ్డి, బొక్క జ్యోతి నర్సిహారెడ్డి, అచ్చన పద్మ పాండు, ఎల్మటి లక్ష్మి దేవేందర్‌రెడ్డి, తాండ్ర ఇందిరమ